Reg No. M. 3152.

5-8-49 శుక్రవారము

ESTD: 1930

# జమీన్ రైతు

"THE ZAMIN RYOT" An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 20 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 31



అబ్బ! ఎంత చిక్కుప్రశ్న: కాంగ్రెసు కార్యవర్గ సమావేశం అయిపోయి వెలుపలికొచ్చినతర్వాతకూడా పండిట్ నెహ్రూ, మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్‌లు ఏదోముఖ్యమైన సమస్యను చర్చిస్తున్నారు.

## లోకాభిరామాయణం

చండి జగన్నాధం

అపనాదేశ్ అంటే ఆమంచర్లవారికి అంత ఆగ్రహమెందుకో? వెనకటికి - న్యాయమైనట్టు వారి "ఆంధీ" ఒకచిత్రంఅయితే, నేనే మహాత్మాగాంధీ - అని ఫిల్మిండియాఎడిటర్ బాబూరావ్ పటేలు వ్యాఖ్యానించారు. అపనాదేశ్, ద్రోహి, నవజీవనం, (లోగడ మాలపిల్ల, గృహలక్ష్మి, మళ్ళీపెళ్లి, విశ్వమోహిని) వంటి చిత్రములు దేశంలో ప్రజలను కలవరపెట్టే కొన్ని సమస్యలను బహిరంగపరచి, వాటిని పరిష్కరించేటందుకు తగిన ఆలోచనను పురికొల్పే ప్రయత్నము చేసినవి.

ఆప్రయత్నంసఫలమైతే మంచిఫిల్మ్ అంటారు. చెడిపోతే, ఫిల్ము బాగాలేదంటారు. అంతేగాని సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయలేదని ఫిల్ముతీసినవారిని నిందించుట భావ్యంగాదని నా అభిప్రాయం. అపనాదేశ్‌లోని ఆ తెలుగుపాటలు వుండకపోతే లేకాపోతే. ఇటువంటి సందర్భాలలో తెలుగుతారలు జాగ్రత్తగా వుండవలెను. విూదటికి యిది గుణపాఠం.

★

పెరియార్ పెండ్లికి ఎంత సంరంభం, ఏమి కథ? ఈ ఉపాఖ్యానమునకు పోల్చదగినది మాకు తెలిసినంతలో శ్రీ శ్రీ కేశవచంద్రసేన్ కూతురి వివాహం. కేశవచంద్రసేనుడు బ్రహ్మసమాజంలో ప్రఖ్యాతిగడించిన నాయకుడు. రవీంద్ర కవిచంద్రుని తండ్రియైన మహర్షిదేవేంద్రనాథ ఠాకూరుతో కొన్ని విషయములందు అభిప్రాయభేదము కల్గి, రెండవ బ్రహ్మసమాజమును నెలకొల్పినాడు. అది లగాయతుమహర్షినడిపిన సమాజమును ఆది బ్రహ్మసమాజ్ అనీ, కేశవుడునడిపిన సమాజమును సాధారణ బ్రహ్మసమాజ్ అనీ పిలిచేవారు. నవ విధాన్ అనే గ్రంథంలో తన సమాజవిధానమును కేశవుడు వెల్లడించినాడు.

కేశవునిప్రతిభ దిగంతముల వ్యాపించినది. లండన్ యూనిటేరియన్ సొసైటీ (ఏకేశ్వరోపాసకులైన ఆంగ్లేయులసంఘం)లో కేశవచంద్రసేనుని గంభీరోపన్యాసం శ్రోతలకు విస్మయమును కలిగించినది. మేరువు తలక్రిందైననూ, సూర్యచంద్రులు దిక్కులుతప్పిననూ, వార్ధి యింకిననూ, కేశవుడు నియమము తప్పడు అని కిమ్మనోటి వందిమాగధేయంతో దిక్కులు పిక్కటిల్లినవి.

ఇట్లుండగా కేశవచంద్రునియింట కల్యాణ మండపం కనిపించినది. ఇక బయలుదేరిన విమర్శకు అంతులేకుండెను. బాల్యవివాహము కూడదని వాదించిన మహానాయకుడు తన కుమార్తెకు 12 వ యేట వివాహముచేయుటకు నిశ్చయించిన ప్రబలకారణమేమి? వరుడు కూచ్‌బిహార్ రాకుమారుడు కావడంతో సిద్ధాంతములు నీటగలియునా? కేశవచంద్రసేనుడు మహాపరాధి అని కేకలు వినబడినవి. కేశవుని సమర్థించిన వారిపల్కులు అరణ్యరోదనములైనవి.

పెరియార్ ఈరోడ్ వెంకట రామస్వామి నాయకర్ ఈమధ్యనే, ఈడువచ్చినపిల్లను పెండ్లి చేసుకున్నందుకు చూపినకారణము అపఖ్యాతి భయం. ఇందుకుగా మరొకతివిని బలిగొనడం మరింతదోషం. కాని ఈవిషయంలో స్వయం తరంగవశ ఆదోషంలేదని శ్రీ నాయకర్ అంటాడేమో? ఏమైనప్పటికీ శ్రీ నాయకర్‌పై అన్నా మరైక్కర్లం సాగించినదాడి కేవలం ఈవివాహ మహోత్సవానికి సంబంధించినది కాదేమో? స్వయమర్యాదకక్షిలో పురుక్షి (విప్లవం) ఘోరణివసించి, అంతర్యుద్ధం చాలాకాలంగా వుంటూవచ్చింది. ఈశక్తి ముందుకుపోలేదు, వెనుకకురాలేదు. త్రికంకు స్వర్గానసంకోచాత్మలై ఈ శక్తిదారులు ఎన్నాళ్లుండగలరు? చివరకు జిన్నా శరణంగచ్ఛామి అని (వారి) మార్గకామియైన సర్ సి. పి. ధోరణిలోని విచిత్రమార్గాన) వెళ్ళి ఈశక్తి ద్రావిడనాడులో అనార్య వ్యవహారంలో పడిపోయింది.

ఈశక్తిలోని ప్రగతిశీలురు ఇ. వి. ఆర్. పై దూకడమే పనిగాపెట్టుకోవక, ఆ వృద్ధుని ఇంతటువదలి, దేశంలోని పురోగామిపక్షములను పరిశీలించి వాటిలో తమ రాజకీయదక్షతను ప్రదర్శించడం ప్రయోజనకరమని మా అభిప్రాయం.

★

చైనాలో బ్రిటిషువారి 'అమెథిస్ట్' కమ్యూనిస్టుల నిరోధమును ఎదిరించి, యాంగ్‌ట్సీనది దాటి, హాంకాంగ్ చేరుకున్నది. భళాభళి! అది దెబ్బ అని బ్రిటిష్‌కరిటి అభినందించినాడు.

ఇదివరకు చైనాలో బ్రిటిషువోడలపై కమ్యూనిస్టులు కాల్పినకాల్పుల సందర్భంలోని సంఘటనలకు జవాబ్దారీని అంగీకరించవలసిందిగా "అమెథిస్ట్" అధికారులను కమ్యూనిస్టులు కోరినారు. ఆ కోర్కెను నిరాకరించి "అమెథిస్ట్" బయల్వెడలింది.

బ్రిటిష్‌వారిపట్ల తమ వైముఖ్యమును సోవి

★ కొరత 12 పేజీలో

## కేంద్రప్రభుత్వంలో ప్రముఖ కమ్యూనిస్టుకు ఉద్యోగం!

చిరకాలంగా భారత కమ్యూనిస్టుపార్టీ దాసుడు, యుద్ధకాలంలో అకస్మాత్తుగా సామ్రాజ్యవాదయుద్ధం, ప్రజాయుద్ధముగా మారినప్పుడు, ఆ నినాదాన్ని తీసుకొని స్వాతంత్ర్యపోరాటానికి విఘాతంగా సామ్రాజ్యవాదులకు సహాయంచేసిపెట్టిన పార్టీలో ప్రముఖవ్యక్తి, నిన్న మొన్నటివరకు నెహ్రూప్రభుత్వంపైగొరిల్లాయుద్ధంచేసిన మాస్కో సైనికుడు శ్రీ జూనియర్ కంభంపాటి సత్యనారాయణ నేడు కేంద్రప్రభుత్వ అధికారాఖలో ముఖ్యవుద్యోగంలో వున్నాడనే వార్త ఆయిా శక్తులపాఠకులకు వినిపించేందుకుసిగ్గుగావుంది. మద్రాసు ప్రజారక్షణచట్టంక్రింద అరెస్టుచేయబడి, ఆమధ్య లేనకూ, కమ్యూనిస్టుపార్టీకి గిట్టదని జైలుజీవితంనుండి విముక్తిపొందాడు యీ జూనియర్ కంభంపాటి. ఎలాగో కేంద్రప్రభుత్వంలో నౌకరిసంపాదించుకొని, మాస్కోలో మన రాయబారిగా సర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నియమితుడైనతర్వాత, ఆయన్నాశ్రయించి, మాస్కో రాయబారి కార్యాలయంలో తన్ను వుద్యోగిగా తీసుకోవలసిందిగా ప్రార్థించాడట. రాధాకృష్ణన్ తప్పక తీసుకపోతానని మాటకూడా యిచ్చాడని తెలుస్తున్నది.

కమ్యూనిస్టులు పార్టీతో తమకేలాటి సంబంధంలేదంటూ విడుదలయ్యి, తాముమాత్రం పూరకుండి, అతిరహస్యంగా తమ అనుచరులను సహాలిచ్చి పార్టీ కార్యక్రమాన్ని యిదివరకటి కంటే జయప్రదంగా సాగిస్తున్నారట. ఇలాంటప్పుడు, యిలాటి విద్రోహశక్తులను ప్రభుత్వ కీలకస్థానాల్లో పెట్టితే, ఏదోఒకరోజు ప్రభుత్వాన్నే ముంచెయ్యరా? ఇప్పటికే ప్రభుత్వశాఖలలో పంచమాంగదళం చాలావుంది. వీరిని కూడా చేర్చుకొంటే యిక వేరేచెప్పనిలేదు. ప్రభుత్వం యిలాటి విషయాల్లో యింతగుడ్డిగా ఎలా ప్రవర్తిస్తుందో మాకర్థంకావడం లేదు. దేశ శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అయినా కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి యిలాటి కమ్యూనిస్టుల ప్రవేశాన్ని నిరోధింపవలసి వుంటుంది.

—మాధిన్ని విశేషరి.

## WEDDING

### పెండ్లి పిలుపు

విరోధి సంవత్సర శ్రావణ మాసంలో జరుగు అన్ని వివాహములకు, శుభ కార్యములకు అవసరమయ్యే అన్ని సిల్కు, పట్టు, నూలు, మిల్లు, రకాల వస్త్రములు ప్రత్యేకంగా మనోజ్ఞమైన రంగులు, అంచుల్లో తేబడినవి.

తామంతా బంధుమిత్రముగ విచ్చేయ ప్రార్థన.

తమ విధేయులు,

లక్కాస్టోర్సు

చిన్నబజారు — నెల్లూరు.

# నెల్లూరు చుట్టుపట్ల

— విమర్శకుడు —

కావలి:- ఎన్ని పర్యాయములడిగినా కార్యనిర్వాహకులు లెక్కలివ్వడంలేదు. ఇంకా ఆలస్యం చేసేయెడల, ఈ కావలిలో సంభవించిన ఇతరులిచ్చే లెక్కలు బహిరంగపరచవలసివస్తుంది సుమా!

* * *

నెల్లూరుజిల్లా అర్ధ సంవత్సరపు ఇరిగేషను కాన్ఫరెన్సు 17-8-49 ఉదయం 10 గంటలకు కలెక్టరాఫీసులో జరుగును. నీటిపారుదలకు సంబంధించిన విషయములు చర్చింపబడును.

* * *

జనకోట:- 3 తేది రాత్రి కోవూరులో సీట్లాటకు వస్తానన్న డబ్బిచ్చేయలేదని ఆకలం కయ్య తన భార్యజడను కోసినాడని పోలీసులకు రిపోర్టు.

ఇది "సత్యవ్యసనశాస్త్రం, అష్టాధ్యాయి లాంటివి వచ్చిన మాదకళ్లోకం" ప్రకారం తప్పు కాదు - గా నేరము.

* * *

టీ:- మన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ట్రాన్స్‌ఫర్ సందర్భంలో ఒకటో తేదీ సాయంత్రం కొందరు క్లెర్కులు వారికి టీ యిచ్చి గౌరవించారు.

## గూడూరుకు యిద్దరు మంత్రులరాక.

9—8—49

గూడూరు పంచాయతీబోర్డు ఆఫీసు భవన శంఖుస్థాపన స్థానిక శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి గారిచే; బస్‌స్టాండు, కస్టమ్సాఫీసుల శంఖుస్థాపన ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిచే గావించబడును. బహిరంగసభ ఆరోజు సా॥ 5 గంటలకు మిలిటరీ గ్రౌండ్సులో.

అధికారులకు యిట్టివి గాఢమని వ్యతిరేకిస్తున్న రాఘవయ్య యం. ఎల్. ఏ. గారే ఆహ్వానంలో చేయివేసుకొన్నారే అని కొందరాశ్చర్యపడుతున్నారు. మా రాఘవయ్య, ఆ నేటప్పుడు ఆలోచించలేదుగాని ఆచరణలో ఎవరికిగాని యిట్టి తప్పవు సుమా!

* * *

కోవూరు పోలీసు:- మహాలింగ్ సాహెబ్ సబ్ యిన్స్‌పెక్టరు సెలవుపై పోయినప్పుడు కమ్యూనిస్టుల దురుకుట, యిక్కడ రహస్య సభలు సమావేశాలు జరుగుతున్నవని, ఫలాని ఫలాని వ్యక్తులు వారికి రహస్యవార్తలందిస్తున్నారని బహిరంగంగా చెప్పి ఆవ్యక్తులను పట్టుకొని రమ్మన్నాడట. అది మొదలు ఆవ్యక్తులను కమ్యూనిస్టులు బెదిరిస్తున్నారట. అది స్వభావమేనా? సబ్‌యిన్స్‌పెక్టరు ఈ పొరపాటు పనిచేసినందుకు చింతిస్తూ ఆ యిద్దరి వ్యక్తులమీద ఒకదెబ్బ పడకుండా చేయవలసిన బాధ్యత తనపైన వేసుకోవలసి వుంటుంది.

## హెజ్‌మోడీతో సంభాషణ

రెవిన్యూబోర్డు మెంబరు, జమీందారీలరద్దు ప్రత్యేకోద్యోగి శ్రీ వి. యస్. హెజ్మోడీతో యీరోజు (5-8-49) నెల్లూరులో కలుసుకొని సంభాషించాను. వారి ధోరణిజూడగా మొదటి బ్యాచ్ జమీందారీలు స్వాధీనపెట్టుకొనుట 4, 5 మాసములలో పుగ జరగదని వూహించుకోవలసివుంది. వివరాలు వచ్చేవారం.

—నెల్లూరు వెంకట్రామానాయుడు.


కోవూరు
సీతారామాంజనేయ టాకీస్‌లో

**9-8-49 మంగళవారంనుండి**

ఆంధ్రదేశమంతటను శతదినోత్సవాలు జరిగి
ప్రజలమన్ననలు పొందిన ప్రతిభావారి

# బాలరాజు

ప్రదర్శింపబడును

★

క్రొత్తయంత్రాలు * విలువైనతెర *
సుఖమయమైన సీట్లు * అంతా హాయినిచ్చే యేర్పాట్లు

★

నెల్లూరు వెంకటరెడ్డి
ప్రొప్రయిటరు.

# ★ పెళ్ళిళ్ల పురాణం ★

[చిత్రగుప్తుడు.]

అరవిందాశ్రీమ వాసిన్నీ, పర్యసంగ పరిత్యాగిన్నీ అయిన తిక్కవరపు వెంకటారామిరెడ్డి (చిన రామిరెడ్డి) గారి సోదరి శేషమ్మ, బావమరిది జక్కా బలరామిరెడ్డిగారల, పుత్రీపుత్రికలమన్నా, జిల్లాలో ఎక్కువ భూవసతిగల సంపన్న గృహస్థులు కూకటి కోదండరామిరెడ్డిగారి సోదరులు వెంకటరెడ్డిగారి పుత్రికలమన్నా, చిత్తూరు కిట్టమంచి రామలింగారెడ్డిగారి జ్ఞాతివర్గానికి చేరినవారున్నా, అంటే మన శేబాల పట్టయ్య వియ్యంక వర్గానికి చెందినవారున్నా, అయిన గవర్నర్ మిలిటరీ సెక్రెటరీన్నీ కే 3 వ పిల్లాను శ్రీ కస్తూరిబా విద్యాలయమున రెండు పెండ్లిళ్ళు ఏక సమయమున జరిగినవి.

జక్కా బలరామిరెడ్డిగారి పుత్రులు వెంకట సుబ్బారెడ్డిగారికి, కూకటి వెంకటరెడ్డిగారి పుత్రిక కామాక్షిదేవినిచ్చిన్నీ; బలరామిరెడ్డిగారి తనయ సుగుణాదేవిని గవర్నరు మిలిటరీ సెక్రెటరీ మేజర్ సి. యస్. రెడ్డి (కిట్టమంచి శివానందరెడ్డి) గారికిచ్చిన్నీ వివాహం వైభవోపేతంగా జరిగింది.

శివానందరెడ్డిగారికి ముందు రిజిష్టర్డు వివాహమున్నా, పిమ్మట హిందూ సాంప్రదాయం ప్రకారం మంగళ మాంత్రికధారణాదుల పద్ధతిగానున్నా, జక్కా వెంకటసుబ్బారెడ్డిగారి వివాహం కేవలం హిందూ సాంప్రదాయమునననుసరించిన్నీ జరిగినవి.

వివాహము జరిగినది పవిత్రమూర్తి భారత పిత గాంధీజీ ధర్మపత్ని పేర స్థాపించిన కస్తూరి దేవి విద్యాలయములో; కల్యాణవేదికా ఆకాశమంత ఎత్తున నిర్మింపబడిన అలంకారయుతమైన పెద్దపందిరిలో; యాజమాన్యమూ బంధుమిత్ర ప్రీతి కరుడు రావుసాహెబ్ జక్కా పట్టాభిరామిరెడ్డిగారిది; అధ్వర్యమూ వారి కుటుంబికుల వితరణ విభవములక్రింద; సదస్యులా వితరణ దానశీలి పారస్వతప్రియులు తిక్కవరపు రామిరెడ్డి, మంత్రి గోపాలరెడ్డి, ఏ. సి. రెడ్డి మున్నగు ప్రముఖులు; వివాహితులా విద్యావంతులు అధికార సమన్వితులు; ఇచ్చి పుచ్చుకొన్నవారా ఒక పక్క ధనాఢ్యులు, ఒకపక్క భూస్వాములు; చదివించిన కట్నాలా భూవసతాంతరాలు దద్దరిల్లిపోయేవి. ఇక వివాహము విజయవంతంగా అమోఘంగా జరిగిందని వేరే చెప్పనవసరంలేదు.

కూకటి కోదండరామిరెడ్డిగారు తన అన్న బిడ్డ కామాక్షిదేవిని తనకసంపన్నయురాలుగా క్షీవించి యాభైవేల రూపాయలు కంటుకొన్నారు (కాతాలవిగాదు ముట్రించిన కొత్తనోట్ల రూపేణా) చదివించిరి.

జక్కా బలరామిరెడ్డిగారు తన అల్లుడు మేజర్ శివానంద రెడ్డిని ఆశీర్వదిస్తూ 20 వేల రూపాయలున్నా, సుగుణాభాగ్యయగు తన కొమార్తెను ఆశీర్వదించి 80 వేల రూపాయలున్నా చదివించిరి. ఈ మొత్తాలను చూచి అందరూ గుండెలు బాదుకొన్నారు. ఉన్నవారు ఉన్నవాళ్ళకు పెట్టినారే దిన్నవారి కెందుకీ ధర్మాశ్చర్యములు అంటే, ఇవి అనుకరణ చేయించి క్రిందవరకు ఆపాదించి మధ్యరకం కుటుంబాలను భ్రంశింపచేస్తుందే అనేదానికిగాసీ, లేనిచో యువతులు పరమానందాంతరంగ ధరితులు కావలసినదే.

ఆక్షేపించేవారికి అందుగు సుబ్బానాయుడంట పెళ్ళిమొదలు అధవ కుటుంబమువరకు తప్పులు దొరక్కపోవులేండి. ఈ పెండ్లిలో కూడా చిన్న చిన్న లోపాలు ఎన్నో వుండవచ్చు. సుగుణాలుంటే అసలువారిక్రింద జమకట్టండి. తప్పులుంటే అధ్వర్యము చేసినవారి లోపాలక్రింద ఖర్చువ్రాయండి.

కల్లు, మొత్తం, వెరశి, టోటల్ గా లెఖవేస్తే నదుమములలో ఎవరితప్పయినా వుప్పుకే అధిక్యమివ్వవచ్చు. దాన్ని వంటవాళ్లమీద త్రోసేదానికంటె వుప్పుకు ప్రాధాన్యమిచ్చిన లవణాధిపతి గాంధీగారి నెత్తినేత్రోస్తే పోతుందిలెండి!

సాయంత్రం టీ పార్టీ నేషనల్ లాడ్జివారి యాజమాన్యమేనంటే, రుచి పాకాలనుగూర్చి ప్రత్యేకంగా చెప్పపనిలేదు.

## డ్యాన్సు

కుమారి వైజయంతిమాల లాస్యం 16 వందల రూపాయల విలువచేయదగినదే. లలితా పద్మి... కంటే కొంత మెరుగేనన్నారు అందరు. ఇప్పటికే పొడుగైంది-క్షమించండి.

* * *

మన డిప్టికలెక్టర్ యస్. వెంకటాచలం నాయుడుగారి కుమార్తె వివాహంలో బహూకరణాలు బంధువుల వల్లనేగాని క్రింది అధికారుల వల్ల తదితరులవల్ల స్వీకరించబడవని బహిరంగంగా చాటినందుకు అభినందనాలు. ఇది తక్కిన ఉద్యోగులకు మార్గదర్శకమగుగాక.


ఒకటీ, రెండూ, కాదు!!

అనేకరకాలు

★

1. ఇంగ్లీషు ఆర్గండి ప్రింటెడుచీరెలు.
2. మైసూరు జార్జెట్ చీరెలు.
3. సిల్కు చీరెలు రకాలు.
4. కాటన్ — ప్లెయిన్ — ప్రింటెడ్ రకాలు.

ఎన్నోరకాలు కొత్తగావచ్చినవి

* * *

ది భారతీమార్టు లిమిటెడ్

మద్రాసు నెల్లూరు

# నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికలు

★ ★ ★ మా రాజకీయ విజ్ఞాని ★ ★ ★

జిల్లాబోర్డు అభ్యర్థుల నియామకం జరిగిపోయింది. కమిటీవారు చాలాభాగం నిష్పాక్షికంగానే చేశారు. ఎవరికైనా కొన్ని పొరపాట్లుండక తప్పవు. అవి కేవలం పొరపాట్లేగాని, కేవలాల పాత్రాల ననుసరించి నడచుకొనే మార్గాలుగా కనపడలేదు.

దర్శి డివిజన్:- ఈ డివిజన్ విషయంలో ఆక్షేపించవలసిందేమీ కనపించలేదు.

పొదిలి:- పెదారికట్ల ఫిర్కాకు కైపు వీరారెడ్డిని నియమించారు. కైలు అర్హతవుండేవారు గదా పోనీలెండి పాపం! పొదిలి విషయంలో కమిటీవారి సెలెక్షన్ యుక్తాయుక్తంగావున్నా, మా రిమార్కు మాత్రం అట్లనే వున్నది.

కనిగిరి:- కనిగిరి సర్కిల్‌కు బి. మాలకొండారెడ్డిగారికే టిక్కెట్ యిచ్చారు. అంటే ఆతనిలో ఎక్కువా గెలవలేమకాబట్టి, ఆతన్నే మరలో కలుపుకొన్నారని అర్థము. దీనికి మా ప్రత్యేక వ్యాఖ్య అవసరంలేదు. మోపాడుఫిర్కా విషయంలో తూమాటి వెంకటప్పయ్య గారుండగా వీరాంజనేయులుగారిని నియమించారు. జిల్లాలో ఒకబ్రాహ్మడికైనా సీటు యివ్వవలసివుంటుంది. అది మేము కావలిలో సూచించాము. కమిటీవారు కనిగిరిలో యిచ్చారు. అంతమాత్రమే!

కందుకూరు:- కందుకూరు విషయంలో మాకేమీ చెప్పదగిన ఆక్షేపణలులేవు. గుడ్లూరు ఫిర్కాలో మక్కెన రామయ్యకంటే, రాజా రావదగినవాడంటారు కొందరు. కాని అది చిన్న విషయం. ఎవ్వరైనా పరవాలేదులెండి!

కావలి:- కావలి సర్కిల్‌కు పేలిరెడ్డి వెంకారెడ్డినినియమించడం ఏమంతఆక్షేపించతగిందిగాదు. ఇకతక్కిన సర్కిళ్లలో సరిగానేవుంది. కాని హరిజన రిజర్వుసీటు పరాయి పక్షంవాడు, చదువుకున్నవాడు చిన్నయ్యకే యిచ్చివుంటే బాగుండేదేమో!

ఉదయగిరి:- ఒక్క వంటిపాడు సర్కిల్ తప్ప తక్కినవన్నీ ఆక్షేపించదగినవేమీలేవు. వంటిపాడు విషయంలో, గణపం బాలకృష్ణారెడ్డి కైలుకు పోయినవాడంటారు. కాని ఆయన్ను కాంగ్రెసువాడి అనే దానికంటే కమ్యూనిస్టు భావాలు గల్లవాడు అంటేనే బాగుంటుందేమో!

ఆత్మకూరు:- కొన్నిస్థానాలు ఖాళీగావున్నవి. ఒక దానికి సంజీవరెడ్డిని చేర్చారన్నారు. అయితే మాకొచ్చినలిస్టులో ఆపేరులేదు. కాని యువకుడు, మంచి భావాలు గల్లవాడు, విద్యార్థి కాంగ్రెసులో మొదటినుండి పనిచేస్తున్నవాడు, రాజకీయ రంగంలోకి యితన్ని లాక్కురావడమే బాగుంటుంది. స్త్రీల రిజర్వుడు విషయంలో అక్కడ పార్వతమ్మను వేడితేనే బాగుంటుంది అంటారు. అట్లయితే రుక్మిణమ్మకు నెల్లూరులో స్థానమిచ్చి ఆత్మకూరుకు పార్వతమ్మను నియమిస్తే బాగుండేదేమో!

కోవూరు:- అల్లూరుకు ఎదటి పక్షంవాడైన రామకృష్ణారెడ్డిగారిని నియమించడంలో కమిటీవారు వుచితంగా ప్రవర్తించారు. అయితే రామకృష్ణారెడ్డిగారు ఎంత వర్కింగ్ కమిటీ సభ్యుడైతే మాత్రం, నోటీసు యిచ్చినా కమిటీవారి ఎదుట హాజరుగాకపోవడం అంతసముచితంగా లేదు. ఈ ఒక్క కారణంతో వారు నియామకం చేయకపోయినా పైవాళ్లుగూడా ఆక్షేపించలేరు చూడండి. బుచ్చి సర్కిల్ విషయంలో ఎవ్వరూ కోరిక యివ్వలేదనే వాదం అట్లనే వుంది. దశరధరామిరెడ్డి ఆ ఫిర్కాకు ఏమాత్రం చాలిన వ్యక్తిగాదు. కాని మరొకరెవ్వరూ చేసిన దరఖాస్తులేకపోయె! మొత్తం ప్రాంతానికి వర్కింగ్ కమిటీ సభ్యులకే వుండవలసిన ప్రాధాన్యం వుండలేదు. మొత్తంమీద ఒకచోట కాంగ్రెస్ అభ్యర్థితో పోటీ చెయ్యవద్దని మాత్రం యావాదికి మాగట్టి సలహా. ఈతాలూకాలో తక్కిన సభ్యులనుగూర్చి మాకేమి ఆక్షేపణలు కనుపించలేదు.

నెల్లూరు:- ముత్తుకూరుసర్కిల్ విషయంలో మా ఆక్షేపణ అట్లనేవున్నది. ఒకప్పుడు ఎప్పుడో ఓరాయుకాలంనాడు కల్లుచెట్లుగీకకుయిచ్చివున్నా అది చిన్న విషయంగా మరచిపోదగింది. సుందరరామిరెడ్డి బి. ఏ. చదువుకొని కైలుకుపోయివచ్చినవాడు. మురాలదృష్టితో కాకుండా ఆలోచించదగింది. అట్లని మువ్వూరు వీరాస్వామిరెడ్డి విషయంలో వ్యక్తిగతంగా మాకేమీ వ్యతిరేకించదగిన కారణాలులేవు. పోతే నెల్లూరు స్త్రీల రిజర్వుడు విషయంలోమాత్రం మా ఆక్షేపణ గట్టిగా నిల్వలో వున్నది. రాష్ట్రసంఘంవారైనా కోరాలు రుక్మిణమ్మను ఆత్మకూరులో అపనమ్మకంగా పెట్టడానికంటే ఆమెకు నెల్లూరులో స్థానంయివ్వడమే సబబుగా వుంటుంది. ఇందుకూరుపేట సర్కిలుకు కాలిరెడ్డి వదులుకున్నాడట. ఇంతమాత్రపుత సమదృష్టి మరెవ్వరికైనా అవకాశమివ్వకుండా ప్రోత్సహించడం తప్పు - తప్పన్నారుగూడా! ఇంకెవ్వరూ లేకపోతే కనిగిరిమాదిరైనా ఆ టిక్కెట్టు మాకుకే టిక్కెట్టిస్తారా ఏమిటి?

రాపూరు:- ఇది గతపర్యాయం ఓడిపోయిన చోటు. కావున తాలూకావారందరు గట్టిగాపట్టినందున సుబ్బలక్ష్మమ్మకు స్థానమిచ్చామంటారు. తాలూకా పెద్దలుగూడా అంతమాత్రమాలోచించవద్దా? కేవలం ఆత్మీయులుగావుండే సుబ్బలక్ష్మమ్మనవద్దని, పరాయివాళ్లకు పోటీవ్వమని చెప్పడం వ్యక్తిగతంగా మాకు సబబు గాకపోయినా, కైలుకుపోయివచ్చినవాళ్లు, కాస్తోకూస్తో రాజకీయరంగంలో తిరుగుతుండేవాళ్లనువదలి యీ అమ్మాయికి ఇవ్వమనడంలో మాకేమీనోరాడదం లేదు. ఇది కమిటీవారికంటే తాలూకా పెద్దలకే బాగా ఆలోచించవలసిన విషయం. ఈ తాలూకాలో తక్కిన స్థానాలనుగూర్చి మాకేమీ ఆక్షేపణలేదు.

గూడూరు:- ఇదివరకు కాంగ్రెసువాడు కాకపోయినా నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిని అక్కడ తీసుకురావడం సబబుగానేవుంది. అయితే వీరు ఖద్దరన్నా వేస్తున్నాడా అనేది మాకు తెలియదు. ముస్లిం రిజర్వుడు సీటు విషయంలోగూడా సరైన నిర్ణయమే జరిగింది.

సూళ్ళూరుపేట:- డివిజన్‌లో ఆక్షేపించదగిందేమీలేదు.

వెంకటగిరి:- వెంకటగిరి విషయంలో కల్యాణరావు ఏపక్షంవాడైనా అతన్ని నిర్ణయించడం న్యాయము, ధర్మము. న్యాయమైతే అతనికుటుంబానికి పెన్షన్‌గూడా యివ్వవలసివుంటుంది. ఇట్లాటి విషయాల్లో ముఖా రాజకీయాలు పొర్తిగా పనికిరావు. అట్లనే సిద్ధాగుంట సర్కిల్ విషయంలోగూడా గుజ్జలపూడి వెంకటసుబ్బానాయుడుగారి నియామకంగూడా సబబుగావుంది. రంగినేని రామానాయుడుగారు యువకుడు, యుక్తమైన వ్యక్తి కావచ్చును. కాని సీనియారిటీ ప్రకారం, మొదటి నుండీ పనిచేస్తున్న గట్టివ్యక్తులకు పాతవారిని వదిలిపెట్టగూడదు. రామానాయుడుగారికి కావాలంటే మున్ముందు అవకాశాలున్నవి. వెంకటసుబ్బానాయుడుగారు గత పర్యాయం కాశిపరెడ్డిగారికోసం తన స్థానాన్ని వదులుకోడం, జిల్లా కాంగ్రెస్ సభ్యుడుగా కల్యాణరావుగారిని వెంకటగిరిలో ఓడగొట్టినప్పుడు, తన స్థానాన్నిచ్చి కాంగ్రెస్ ప్రతిష్ఠను, జమీన్‌రైతు సంఘపు మర్యాదను నిలబెట్టిన పెద్దమనిషి. జిల్లా జమీన్ రైతు సంఘం అధ్యక్షుడుగావున్నవాడు. 1937 జమీన్‌దారీ విచారణ మొదలు గట్టిగాపనిచేస్తున్నవాడు. కావున్నే జమీన్ రైతు పత్రిక ట్రస్టు బోర్డులోగూడా వీరి యోగ్యతనుబట్టి స్థానమివ్వబడింది. కావున వీరి నియామకం ఏమాత్రం ఆక్షేపించ దగిందిగాదు.

* * *

వి. వి. రెడ్డి నెల్లూరుకు వేస్తాడట.

—కొరవ 6-వ పేజీలో.



